చెట్టు నుండి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చీపురుపల్లి : గరివిడి మండలం శివరాం గ్రామానికి చెందిన కోరాడ రామస్వామి (51) అనే వ్యక్తి గురువారం నాడు కొబ్బరి బొండాలు తీసే క్రమంలో చెట్టు నుండి జారిపడి మృతి చెందాడు. చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు సమాచారం మేరకు కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న రామస్వామి గురువారం నాడు చెట్టు పైకి ఎక్కుతుండగా కత్తి జారిపడి కాలుకు గాయమవడంతో చెట్టుపై నుంచి జారిపడ్డారు. గాయపడిన వ్యక్తిని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందినట్లు పోలీసులు వివరించారు. ఈ మేరకు చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్మశానవాటిక అభివృద్ధికి స్థలం కేటాయించాలి : మాజీ విప్ గద్దె బాబురావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలోని స్మశాన వాటిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం సుమారు 20 సెంట్లు స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వ మాజీ విప్, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు డిమాండ్ చేశారు. గురువారం నాడు చీపురుపల్లిలోని స్మశాన వాటికలో అభివృద్ధి పనులను జరిపిస్తూ విలేకరులతో మాట్లాడారు. స్మశాన వాటిక పేరుతో రెవెన్యూ రికార్డుల ప్రకారం మూడు ఎకరాల 18 సెంట్లు స్థలం ఉన్నప్పటికీ కేవలం 22 సెంట్లు మాత్రమే ప్రస్తుతం స్మశాన వాటికగా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. పట్టణం పెరుగుతున్నకొద్దీ స్మశాన వాటిక ఉపయోగం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న స్మశాన వాటికకు ఆనుకుని ఉన్న స్థలాన్ని కేటాయించి అభివృద్ధి కొరకు అధికారులు సహకరించాలని ఆయన కోరారు. గత కరోనా సమయంలో రోజుకి ఐదు నుండి పది వరకు మృతదేహాలు వచ్చేవని అటువంటి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు నెలకొన్నాయని ఆయన వివరించారు. స్మశాన వాటిక పేరుతో ఉన్న స్థలాలన్నీ ప్రస్తుతం కబ్జాకి గురికావడంతో స్మశాన వాటిక స్థలం చిన్నదిగా మారిందని ఆయన వివరించారు. రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అదనంగా స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు.

ఈనెల 30న వీఆర్ఏల సమస్యలపై కలెక్టరేట్ వద్ద ధర్నా

రాష్ట్ర అధ్యక్షుడు గట్టు వెంకన్న

విశాలాంధ్ర-వేపాడ : వీఆర్ఏల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 30న బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పే స్కేలు అమలు చేయాలని,అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని, ఏళ్ల తరబడిగా నామినిలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని, అటెండర్ అలాగే నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20 శాతం నుండి 70 శాతం వరకు పెంచాలని, అలాగే అక్రమ డ్యూటీలను రద్దు చేస్తూ విఆర్ఏల న్యాయపరమైన సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరుగుతుందని కావున వీఆర్ఏలు అందరూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నేడు ఏ.పి.ఆర్.జేసి, ఏ.పి.ఆర్.ఈ.ఐ, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలు

కట్టుదిట్టంగా ఏర్పాట్లు : డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఏ.పి.ఆర్.జే.సి , ఏ.పి.ఆర్.ఈ.ఐ రెసిడేన్షియల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలు ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు డి.ఆర్.ఓ శ్రీనివాసమూర్తి తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులతో డి.ఆర్.ఓ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఏ.పి.ఆర్.ఈ.ఐ రెసిడేన్షియల్ స్కూల్స్‌లో 5,6,7,8 తరగతులలో ప్రవేశం కోసం ఈ నెల 25 న ఉదయం 10 నుండి 12 గంటల వరకు జిల్లాలో 6 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈపరీక్ష కోసం 1287మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఏ.పి.ఆర్.జే.సి, ఏ.పి.ఆర్.డి.సి ల్లో ప్రవేశం కోసం మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు 10 కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ.పి.ఆర్.జే.సి కోసం 10 కేంద్రాల్లో 2104 మంది అభ్యర్థులు, ఏ.పి.ఆర్.డి.సి కోసం 77మంది అభ్యర్థులు పోటీపడనున్నారని తెలిపారు. ఈ పరీక్షల కోసం అవసరమగు సిబ్బందిని నియమించాలని, పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని డి.ఆర్.ఓ డి.ఈ.ఓ కు సూచించారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు కూడా మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రల్లోనికి అనుమతించకూడదని తెలిపారు. ఈసమావేశంలో డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు, పరీక్షల సహాయ కమీషనర్ సన్యాసిరాజు, ఏ.పి.ఆర్.ఐ.ఈ జిల్లా కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

నాకు పార్టీలతో సంబంధం లేదు... నేను అందరివాడిని : బొత్స లక్ష్మణరావు

- అగ్నిప్రమాద బాధితులకు బొత్స కుటుంబం వితరణ.
- బొత్స లక్ష్మణరావు చేతులమీదుగా నిత్యవసర వస్తువులు, చైతన్య చేతులమీదుగా పెళ్లికూతురుకి రూ. 75వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలో పతివాడ పంచాయతీ గులివిందల పేట గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను బొత్స లక్ష్మణరావు కుటుంబం పరామర్శించి నిత్యవసర వస్తువులు, కుటుంబానికి పదివేలు చొప్పున నగదు అందజేశారు. ఈ కుటుంబాలలో పెళ్లికి సంబంధించిన నగదు వస్తువులు కాలిపోవడంతో పెళ్లికూతురుకి బొత్స చైతన్య 75000 నగదు అందజేశారు. వికలాంగుడికి 5000 విరాళం అందించారు. అనంతరం పతివాడ పంచాయతీ, మండలంలో భారీగా తరలివచ్చిన తమ అభిమాను లందరితో కలిసి ముచ్చటించారు. తాను అందరివాడినని మానవత్వం ముందు తర్వాతే పార్టీ అని ఆయన అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాబోయే 29 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తమ తరఫునుంచి పార్టిసిపెంట్ ఉంటారని అది ఏపార్టీ ఏది అనేది ముఖ్యం కాదని తమను నమ్ముకున్న నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి తనకు ముఖ్యమని ఆయన బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో బొత్స లక్ష్మణరావు బొత్స చైతన్య, తో మండలంలోని బొత్స అభిమానులు మొత్తం పాల్గొన్నారు.

ఉత్తమ పురస్కారాలు అందుకున్న సర్పంచ్ జ్యోతి, పిఎస్ కృష్ణారావు

విశాలాంధ్ర-కొత్తవలస : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా విజయవాడలో గురువారం రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో కొత్తవలస మండలంలోని వియ్యంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ పులిబంటి జ్యోతి, దేశపాత్రునిపాలెం పంచాయతీ కార్యదర్శి విశ్వనాదు క్రిష్ణారావులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేతులమీదుగా... పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, డిఎల్పిఓ మోహన్ రావు, డ్వామా పిడి శారదాదేవి తదితరుల సమక్షంలో ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. గ్రామ పంచాయతీ పరిపాలన, అభివృద్ధి తదితర అంశాల్లో ప్రతిభను కనబరచి, విశేష సేవలందించినందుకు గానూ ఈ పురస్కారాలకు వీరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పురస్కారాలతో మరింత బాధ్యత పెంచారని, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

లైసెన్సుడు సర్వేర్ల కోసం దరఖాస్తులు స్వీకరణ : మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-రాజాం : రాజాం పురపాలక సంఘం పరిధిలో జి.ఓ.యం.యస్ నెం. 20 తేది 04-02-2025 ది అనుసరించి ప్రజలకు సులభముగా స్వీయ దృవీకరణ అంగీకార పత్రము సమర్పించి, భవణ నిర్మాణ అనుమతులు మంజూరు చేయుట కొరకు లైసెన్సు టెక్నికల్ సర్వేయర్ / లైసెన్సు స్ట్రక్చరల్ ఇంజనీరు గా లైసెన్సు పొందుటకుగాను ఆసక్తి గల, అర్హులైన అభ్యర్థులు (ఐ.టి.ఐ సివిల్, డిప్లొమా సివిల్ మరియు బి.టెక్ సివిల్) ఈ కార్యాలయమునకు నేరుగా గాని లేదా ఏపిఓబిపిఎస్/ఏపిడిపిఎంస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవలసినదిగా రాజాం మున్సిపల్ కమిషనర్ జె.రామప్పల నాయుడు తెలిపారు.

సతివాడ పిఎసిఎస్‌ను సందర్శించిన జెసి సేతు మాధవన్

విశాలాంధ్ర-నెల్లిమర్ల : జిల్లాలోని పూర్తి స్థాయిలో కంప్యూటరైజేషన్ జరిగిన నెల్లిమర్ల మండలం సతివాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎస్ఎస్) కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాదవన్ గురువారం సందర్శించారు. కార్యాలయ సిబ్బందితోనూ, డిసిసిబి జిల్లా అధికారులతోనూ మాట్లాడారు. సొసైట్ లోజరుగుతున్న ఆర్థిక లావాదేవీల గురించి అడిగి తెలుసుకున్నారు. సొసైటీ పరంగా ఆర్థిక అభివృద్ధి సాధనకు తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రయోజన కరమైన సేవలు అందించడంతో పాటు ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సిఇఓ సిహెచ్.ఉమామహేశ్వరరావు, డిసిసిబి డిజిఎం -ప్రసాద్, సతివాడ పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ శ్రీనివాసరావు, నెల్లిమర్ల డిసిసిబి బ్రాంచి మేనేజర్ కె.రజని, సూపర్వైజర్ వైవి ఆర్ మూర్తినాయుడు, పిఎసిఎస్ సిఇఓ సన్యాసప్పుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : దేశంలో, రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం జరిగితేనే గ్రామీణాభివృద్ధి జరుగుతుందని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పంచాయతీలకు సంబంధించిన 73వ రాజ్యాంగ సవరణ 24 ఏప్రిల్ 1993 నుండి అమలుకు వచ్చిందని సవరణ జరిగి 2025 ఏప్రిల్ 24కి 32 సంవత్సరాలు పూర్తి అయిందని పట్టణ మున్సిపాలిటీలకు సంబంధించిన 74 వ రాజ్యాంగ సవరణ జూన్ 1 1993 నుండి అమల్లోకి వచ్చిందని అన్నారు, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13,344 పంచాయతీలు ఉన్నాయని భారతదేశం లో 6,68,596 పైగా గ్రామాలు ఉంటే ఇందులో 5,93,731 నివాస ప్రాంతాలు కాగా 44,865 గ్రామాలు నేటికీ నిర్మానుష్యంగా ఉన్నాయని గ్రామాలు అభివృద్ధి జరగాలంటే మహాత్మా గాంధీ కన్న కలలు నిజం చెయ్యాలని కోరారు, భారతదేశంలో సుమారు 2,69,191 గ్రామ పంచాయతీ లు ఉన్నాయని వాటి అభివృద్ధి కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థిరమైన నిర్ణయాలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు,గ్రామ స్వపరి పాలనలో ప్రజలను భాగస్వామ్యం చెయ్యాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయనికి అనుసంధానం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధిహామీ పథకంలో పనిచేసిన వారికి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉత్తమ కార్యదర్శులకు చిరు సత్కారం

వేపాడ : మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ దినోత్సవం 2010 ఏప్రిల్ 24 నుండి ప్రతి సంవత్సరం పంచాయతీ కార్యదర్శులు జరుపుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సేవ చేయడంలో పంచాయతీరాజ్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని ఈసంస్థలో మనం ఉన్నందుకు గర్వపడాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య (శానిటేషన్), విద్యుత్ దీపాలు నిర్వహణ, త్రాగునీరు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర వెయ్యడంలో ముందుంటామ న్నారు.ఈ సందర్భంగా ఉత్తమ కార్యదర్శులుగా ఎంపిక కాబడిన.ఆర్ కిషోర్ ఓబులయ్య పాలెం.జి అనిల్ కుమార్ పాటూరు పంచాయతీ కార్యదర్శులకు చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ డి రవికుమార్, ఏఓ ఎన్.మహేష్, పిఆర్ఏఈ అలీ, వెలుగు ఏపిఎమ్ సూర్యనారాయణ, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ గొర్లి రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు ఎం.రంగారావు, జోగారావు, బెహరా శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కొత్తవలస మేజరు పంచాయతీ పరిధిలోని రాజపాత్రునిపాలెం వద్దనున్న సచివాలయం-5లో గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు, గ్రామసభను సర్పంచ్ మచ్చ ఎర్రయ్యారామస్వామి, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, ఈఓ బి.శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా సర్పంచ్ రామస్వామి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ.. ఎక్కడ లేని విధముగా మన పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండటం గర్వ కారణమని కొనియాడారు. అందులో ప్రజాపతినిధులుగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ స్థాయిలో పంచాయతీలకు కల్పించడం... ఇందులో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని.. ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారని కొనియాడారు. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ పి.రఘురామరాజు, వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణలత, టీడీపి నాయకులు లెంక శ్రీను, వైసీపి నాయకులు లెంక భాస్కర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉగ్ర దాడికి నిరసనగా జనసేన పార్టీ సభ్యులు మౌన దీక్ష

విశాలాంధ్ర-గజపతినగరం : జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా జనసేన పార్టీ సభ్యులు గజపతినగరంలో గురువారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మౌన దీక్ష చేపట్టారు. పార్టీ పిలుపుమేరకు జనసేన పార్టీ పీఏసీసభ్యురాలు మాజీ మంత్రి పడాల అరుణ ఆధ్వర్యంలో జనసైనికులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాథరావు (జగన్) తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం ఎస్సైగా కిరణ్‌కుమార్ నాయుడు

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కే కిరణ్ కుమార్ నాయుడు గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయనగరం విఆర్ నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈయన జి.యల్.పురం, చీపురుపల్లి, గంట్యాడ, విజయనగరం తదితర మండలాల్లో పనిచేసి ఉన్నారు. ఇక్కడ పనిచేసిన కే లక్ష్మణరావు విజయనగరం విఆర్‌కు బదిలీపై వెళ్లారు.

వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి బదిలీ

విశాలాంధ్ర-వేపాడ : వల్లంపూడి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై బొడ్డు దేవిని విజయనగరం వి ఆర్ లోకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే ఆమె స్థానంలో కొత్తవలస ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్.సుదర్శనను వల్లంపూడి ఎస్ఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంతో ఈమెను బదిలీ చేశారు.కాగా వల్లంపూడి ఎస్సై గా బొడ్డు దేవి విధులలో చేరినప్పటి నుండి వివాదాలకు కేంద్ర బిందువుగా నిలవడం,ఎస్సై దేవి పనితీరుపై పలు ఆరోపణలు ఫిర్యాదుల మేరకు జిల్లా ఎస్పీ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది.అలాగే గుడివాడ గ్రామం నుంచి ఆమెపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన సందర్భంగా డీఎస్పీ వీరాకుమార్ మూడు పర్యాయాలు గుడివాడ గ్రామంలో విచారణ చేపట్టిన విషయము తెలిసిందే.

ఉగ్రవాద దాడిని ఖండించిన మండల వైసీపీ అధ్యక్షులు పొట్నూరు

విశాలాంధ్ర-గుర్ల : దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని మండల వైసీపీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా, ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు.బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు పొట్నూరు సన్యాసినాయుడు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.క్షతగ త్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

15 శాతం వృద్ధిరేటును సాదిద్ధాం

- అందుబాటులో ఉన్న భూమిని సాగులోకి తేవాలి
- స్థానిక పరిస్థితిల కు అనుగుణంగా గ్రామస్థాయి ప్రణాళికలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-గజపతినగరం : జిల్లాలో 15 శాతం వృద్ధిరేటును సాధించే దిశగా స్థానిక పరిస్థితులను బట్టి గ్రామస్థాయి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పారు. ప్రణాళికలను రూపొందించడమే కాకుండా, వాటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. స్వర్ణాంధ్రఏటు జీరో ఫోర్ సెవెన్ విజన్ ప్లాన్ పై నియోజకవర్గస్థాయి అవగాహన కార్యక్రమం గజపతినగరంలో గురువారం జరిగింది. ముందుగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి బాలాజీ మాట్లాడుతూ విజన్ ప్లాన్ లక్ష్యాలను వివరించారు. ముఖ్యంగా 10 సూత్రాలను, వాటిని సాధించేందుకు అవలంబించాల్సిన మార్గాలను పవర్ పాయింట్ ద్వారా తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ విజన్ ప్లాన్ అమల్లో భాగంగా 15 శాతం అభివృద్ధి రేటును సాధించడం మన అందరి లక్ష్యం కావాలని అన్నారు. మన జిల్లా పరిస్థితులను బట్టి ప్రాథమిక రంగంలోనే ఎక్కువ అభివృద్ధిని సాధించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమిని దశలవారీగా సాగులోకి తీసుకురావాలని చెప్పారు. ఉద్యాన, వాణిజ్య పంటల సాగును విస్తరించడం ఉత్పత్తిని ఉత్పాదకతను నాణ్యతను పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు. పాలు, మాసం, ఉత్పత్తిలో మన జిల్లా స్వయం సమృద్ధిని సాధించాలని అన్నారు. వృధాగా ఉన్న చెరువుల్లో చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. సేవారంగం అభివృద్ధిలో కూడా జిల్లాలో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. భోగాపురం ఎయిర్పోర్ట్ ఏర్పాటు తో ఈ రంగంలో అవకాశాలు ఎక్కువ అవుతాయని చెప్పారు. గ్రామస్థాయి పరిస్థితులను వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా గ్రామస్థాయి ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. విజన్ ప్లాన్ కు ఆకట్టుందీగా అమలు చేయడం ద్వారా జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయ శాఖ జెడి వీటి. రామారావు, పశు సమర్థ శాఖ జెడి డాక్టర్ వైవి రమణ, ఉద్యాన శాఖ డిడి ఏవి ఎస్ వి జమదగ్ని, ఏపీ ఎంఐ సిపి డి లక్ష్మీనారాయణ, మత్స్య శాఖ ఇంచార్జ్ విజయ కృష్ణ మాట్లాడుతూ తమ శాఖపరమైన లక్ష్యాలను వివరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రమీల గాంధీ, ప్రకృతి వ్యవసాయం డిపిఎం ఆనందరావు నాలుగు మండలాల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు పకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులకు సత్కరించి వారికి విత్తనాల కిట్లను అందజేశారు.

అభివృద్ధి సాధనలో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

- పంటల సాగు విస్తీర్ణం, ఉత్పతి, నాణ్యత పెరగాలి
- కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-బొబ్బిలి : జిల్లాలో తలసరి ఆదాయాన్ని 15 శాతం పెంచే విధంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రణాళికలను రూపొందించమే కాకుండా, వాటిని చిత్తశుద్ధితో అమలుచేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ద్వారా ఇతర జిల్లాలకు మన జిల్లాను ఆదర్శంగా మార్చాలని అందుకు సంబంధించిన శాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. స్వర్ణాంధ2047 విజన్ ప్లాన్ పై నియోజకవర్గ స్థాయి అవగాహనా కార్యక్రమం పట్టణంలో నిర్వహించారు.జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ ముందుగా మాట్లాడుతూ, విజన్ ప్లాన్ లక్ష్యాలను, జీడీపీ, జీవిఏలను వివరించారు. పది సూత్రాలను, వాటిని సాధించేందుకు అవలంబించాల్సిన మార్గాలను పవర్ పాయింట్ ద్వారా తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ 2047 విజన్ ప్లాన్ అమల్లో భాగంగా జిల్లా తలసరి ఆదాయాన్ని 15 శాతానికి పెంచాలని కోరారు. జిల్లా పరిస్థితులను ప్రాథమిక రంగంలోనే ఎక్కువ అభివృద్ధిని సాధించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమిసుమారు 3 లక్షల ఎకరాలు వరకు ఉందని, కానీ ప్రస్తుతం లక్షా,80 వేల ఎకరాలు మాత్రమే సాగు అవుతోందని, మిగిలిన భూమిని దశలవారీగా సాగులోకి తీసుకురావాలని సూచించారు. వివిధ రకాల పంటలు, అంతర్ పంటలను సాగు చేయాలని చెప్పారు. ఉద్యాన, వాణిజ్య పంటల సాగును విస్తరించడం, ఉత్పత్తిని, ఉత్పాదకతను, నాణ్యతను పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు. గుడ్లు, పాలు, మాంసం ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అందుబాటులో ఉన్న చెరువుల్లో చేపల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. సేవా రంగం అభివృద్ధిలో కూడా జిల్లాలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, భోగాపురం విమానాశ్రయం ఏర్పాటైతే ఈ రంగంలో అవకాశాలు ఎక్కువవుతాయని తెలిపారు. గ్రామ స్థాయి పరిస్థితులను, వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటికి తగ్గట్టుగా గ్రామ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. మండల, గ్రామ స్థాయి అధికారులంతా ఈ ప్రాంతాన్ని తమ సొంత ప్రాంతంగా భావించి, వినూత్నంగా ప్రణాళికలను రూపొందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. 2029 సంవత్సర లక్ష్యాలు, విజన్ 2047 విజన్ ప్లాన్ లక్ష్యాల సాధనలో క్షేత్ర స్థాయి అధికారులదే కీలక పాత్ర అనీ, ప్రతీ ఒక్కరూ ఆదిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వ్యవసాయశాఖ జేడీ వి.టి.రామారావు, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ వై వి రమణ, ఉద్యానశాఖ డిడి ఏవిఎస్ వి జమదగ్ని, ఏపీఎంఐపి పిడి లక్ష్మీ నారాయణ, మత్స్యశాఖ ఇంచార్జ్ డిడి విజయకృష్ణ మాట్లాడుతూ తమ శాఖా పరమైన లక్ష్యాలను వివరించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి నూకరాజు, ఆర్డీవో రామ్మోహనరావు, ప్రకృతి వ్యవసాయం డిపిఎం ఆనందరావు, నాలుగు మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు ఎం శ్రీను, సుధాకర్, సులోచన రాణి, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను కలెక్టర్ తిలకించి, రైతులకు నవధాన్యాల కిట్లను చేశారు అందజేశారు.

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కేజీబీవీలు ఉత్తమ ప్రదర్శన

సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ రామారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 26 కేజీబీవీల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి విజయాలు కైవసం చేసుకున్నారని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ రామారావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 969 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 890 మంది ఉత్తీర్ణత చెందారన్నారు. దీనిలో వంగర మండలం విద్యార్థిని జి కుమారి 584 మార్కులు పొంది కేజీబీవీ లలో మొదటి స్థానం దక్కించుకుందన్నారు జిల్లా వ్యాప్తంగా సుమారు నాలుగు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అదేవిధంగా ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం కేజీబీవీ లలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం జరుగుతుందన్నారు. రానున్న పదవ తరగతి విద్యార్థుల కోసం ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కేజీబీవీ లలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు.

నేడు కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజాం రాక

విశాలాంధ్ర-రాజాం : స్థానిక పాలకొండరోడ్డులోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 25వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు 'స్వర్ణాంధ్ర విజన్ 2047'పై నియోజకవర్గ స్థాయి శిక్షణ కార్యక్రమం జరుగునని ఎంపిడిఓ వావిలపల్లి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, నాలుగు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఏఓలు, ఉద్యానశాఖ అధికారులు, సిబ్బంది హాజరవుతారన్నారు. పంచాయతీ పురోగతి ప్రణాళికలు, జీపీఏ, జిడిపి, పిసిఐ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం
సీల్డు టెండరు ప్రకటన
ఆర్.సి.నెం. ఎ2/5/2025. తేది. 24.04.2025.
శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం వారి దేవరా ఉత్సవము, 2025 సందర్భముగా ది. 12-05-2025 మరియు 13-05-2025లలో (1) శ్రీ పైడితల్లి అమ్మవారి చదురుగుడి మరియు వనంగుడిల వద్ద విద్యుత్ దీపాలంకరణ చేయుటకు మరియు (2) భక్తుల సౌకర్యార్ధం చదురుగుడి ముందు భాగమున మూడు లాంతర్లు జంక్షన్ నుండి పాత సోనియా వరకు షామియానాలు మరియు కార్పెట్లు ఏర్పాటు చేయుటకు సీల్డు టెండర్ కోరడమైనది. పాట షరతులు మరియు సీల్డు టెండర్ వేయు సమయం 05-05-2025 మధ్యాహ్నం గం.2-00ల వరకు. సాయంత్రం గం.5.00లకు తెరువబడును. ఇతర వివరములు కార్యాలయం నందు సంప్రదించవలెను. ఫోను నెం. 08922-222789, 9701046668, 7675901418.
ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & ఛైర్మన్ ఉప కమీషనర్ మరియు కార్యానిర్వహణాధికారి (ఎఫ్.ఏ.సి.)

పుస్తకాలు విజ్ఞానాన్ని పెంచుతాయి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా గ్రంథాలయ సేవా సంఘం మరియు పట్టణ శాఖ సంయుక్తంగా గురువారం ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పుస్తక హుండీ పేరుతో నగరంలో ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద ప్రజలకు, పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను జిల్లా గ్రంథాలయ సేవా సంఘ అధ్యక్షులు కొత్తల ఎర్నాయుడు ప్రజలకు వివరించారు.పుస్తక పఠనం వల్ల విజ్ఞానం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ పుస్తక హుండీలో నగర శాఖ తరపున ప్రజలకు ఉపయోగపడే పుస్తకాలను నగర శాఖ కన్వీనర్ త్యాడ ప్రసాద్ పట్నాయక్, జిల్లా అధ్యక్షుడుకి అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సేవా సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, గ్రంథాలయ సేవా సంఘం తోష్నివాలా వాకర్స్ క్లబ్ సభ్యులు త్యాడ చిరంజీవి రావు, పప్పు విశ్వనాథం, పి.ఏ. రామరాజు తదితరులు పాల్గొన్నారు.

పదిలో ప్రతిభకు బ్రహ్మకుమారీస్ సత్కారం

విశాలాంధ్ర-చీపురుపల్లి : బ్రహ్మకుమారీస్ జ్ఞానం వింటూ మెడిటేషన్ చేస్తూ తాజాగా విడుదలైన 10వ తరగతి పరీక్షలలో 593 మార్కులు సాధించిన. చీపురుపల్లికి చెందిన అలజంగి నవ్యసాయిని చీపురుపల్లిలోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో గురువారం ఘనంగా సత్కరించారు. సేవాకేంద్రం ఇన్చార్జి బి.కే, శాంతి అక్కయ్య విద్యార్థినిని అభినందించి, సాలువతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి మెడిటేషన్ చేస్తూ ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో మంచి మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు. రానున్న రోజుల్లో మరింత అద్భుతమైన విజయాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కృష్ణ, లక్ష్మిలను అభినందించారు. కార్యక్రమంలో బ్రహ్మ కుమారీలు, బీకే నిర్మల, బికే దుర్గ పాల్గొన్నారు.

మే 11న జరిగే కార్మిక సంఘాల సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ రెండో సారి అదికారంలోకి వచ్చి కార్మికులు రక్తం చిందించి సాదించిన 44 కార్మిక హక్కులను చట్టం సవరణ పేరుతో కార్మిక హక్కులకు తూట్లు పొడిచారని దిండుతో దేశంలో కోట్లాది మంది కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పట్టణ కళాసీ సంఘం కార్యదర్శి డి.వర్మ, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ఎం.గోపాలం, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సాయికృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులపై దాడి పెరుగుతుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసి యాజమాన్యాలకు అనుకూలంగా లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చారని విమర్శించారు. కార్మికులు హక్కులు సాధన కోసం మే 20న సమ్మెను జయప్రదం చేయాలని అందుకు కార్మికులు పూజా సంఘాలు మేధావులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మే 11న బొబ్బిలిలో కార్మిక సంఘాలతో సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.గోపాలం ఉన్నారు.

పశువుల అక్రమ రవాణాపై నిఘా పెట్టాలి

రెవెన్యూ డివిజనల్ అధికారి జె.వెంకట సత్యసాయి రామ్మోహన్‌రావు

విశాలాంధ్ర-బొబ్బిలి : రెవెన్యూ డివిజన్ పరిధిలో పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతున్నందున అధికారులు వాటిపై నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి జె. వెంకట సత్య సాయి రామ్మోహన్ రావు అన్నారు. బొబ్బిలి ఆర్. డి. ఓ కార్యాలయంలో డివిజన జంతు సంక్షేమ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ దత్తిరాజేరు మండలం జంతువులు మరియు పశువుల సంతల్లో పశువులను హింసాత్మకంగా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సంతకు లైసెన్స్ లేకపోయిన అక్రమంగా ప్రతిరోజూ సంత నిర్వహిస్తున్నట్లు దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.దేవాలయాలకు మూడు వందల మీటర్ల వరకు ఎటువంటి జంతుబలులు జరగకుండా చూడాలని దాడితల్లి గుడి వద్ద జంతు బలులు జరగకుండా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. చిన్నతనం నుండి విద్యార్థుల్లో జంతువుల పట్ల జాలి, దయ, ప్రేమ కలిగించటానికి పాఠశాలల్లో కైండ్ నెస్ క్లబ్ లు ఏర్పాటు చేయాలన్నారు. డివిజనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అధికారి జి.భవ్య మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టామని పెదమనాపురం పశువుల సంతకు పార్వతీపురం నుండి, ఒరిస్సా నుండి పి.కోనవలస మీదుగా పశువులు అక్రమంగా ప్రవేశించకుండా చర్యలు చేపడతామన్నారు. పెదమానాపురం సంతపై ప్రత్యేక దృష్టి పెట్టి గోవుల తరలింపును అడ్డుకుంటాం అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ గోసంరక్షణ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షులు జీవబంధు లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ బొబ్బిలి డివిజన్ లో పశువుల అక్రమ రవాణా జోరుగా సాగుతుందని దీనిని అరికట్టేందుకు అధికారులు కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయాలని కోరారు. పట్టుకున్న పశువులను సంరక్షించేందుకు వీలుగా గోశాలలో పెట్టడానికి స్థలం మంజూరు చేయాలని ఆర్. డి. ఓ ను

కోరారు. పెదమానాపురం సంత నుండి ప్రతిరోజు రాత్రి పగలు తేడా లేకుండా పశువులను మాంసం కంపెనీలకు తరలిస్తున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ లోనూ నెలకు కనీసం నాలుగు కేసులు నమోదు చేసేటట్లుగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. డివిజనల్ జంతు సంక్షేమ కమిటీ సభ్యులను నూతనంగా చేర్చుకొనుటకు చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం. గోమాత గో సంరక్షణ వారు రూపొందించిన చిత్రపటంతో కూడిన క్యాలండర్లను ఆర్.డి.ఓ. రామ్మోహన్‌రావు, డి. ఎస్. పి.భవ్య కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో బొబ్బిలి ఇంచార్జీ డిప్యూటీ డైరెక్టర్ ఎల్. విష్ణు, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎ. లావణ్య, బొబ్బిలి మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఉప్పాడ సర్వేశ్వరరావు, బొబ్బిలి మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్. వి. ఎ రావు, దత్తిరాజేరు మండల పంచాయతీ విస్తరణ అధికారి వాణిశ్రీ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.వి. ఆర్.సత్యనారాయణ, జిల్లా గోసంరక్షణ సమాఖ్య అధ్యక్షురాలు చింతలపూడి రూపావతి, మహిళ అధ్యక్షురాలు వి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో కేజీబీవీ ప్రతిభ : పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కునాయుడుపేటలో గల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో 2023 -24 విద్యా సంవత్సరంనకు గాను 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి తెలిపారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో పాఠశాల నుండి 40మంది విద్యార్థులు పరీక్షకు హాజరై పరీక్ష రాయగా 36మంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు.దీంతో 90 శాతం విద్యార్థులు పాసైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరిలో ఎస్ యామిని 600 మార్కులకు గాను 568 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా,జి హాసిని 600 మార్కులకుగాను 559 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే యల్.లలిత 600 మార్కులకుగాను 548 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. వీరిలో 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 14 మంది ఉండటం హర్షనీయం అన్నారు. ఈ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం : జన సైనికులు

విశాలాంధ్ర-భోగాపురం : కాశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని జనసేన శ్రేణులు తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, శాసనసభ్యురాలు లోకం నాగమాధవి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి, వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ ప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

ఉగ్రదాడి పిరికి పందల చర్య

పహల్గామ్ ఘటనపై వైసీపీ రాజాం అసెంబ్లీ ఇన్చార్జి డా. రాజేష్ తలే

విశాలాంధ్ర-రాజాం : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ రాజాం అసెంబ్లీ ఇన్చార్జి డా. తలే రాజేష్ విచారం వ్యక్తం చేశారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు.దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి క్షమించరాని క్రూరమైన చర్య అని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని క్షమించరాదని, వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి యావత్ దేశాన్ని కలిచివేసిందన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి అమాయకుల ప్రాణాలను బలిగొందని, బాధితుల దృశ్యాలు ఎంతగానో కలిచివేస్తున్నాయని ఆవేదన చెందారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఇటువంటి సమయంలోనే మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.బాధిత కుటుంబాలకు అందరూ అండగా నిలుద్దామని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు.

ప్రారంభమైన ప్రజ్ఞ వేసవి తరగతులు

విశాలాంధ్ర-రాజాం : వికాస తరంగిణి రాజాం శాఖ ఆధ్వర్యంలో తేదీ 24-04-2025 నుండి తేదీ 03-05-2025 వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ప్రజ్ఞ వేసవి శిక్షణ తరగతులు జరగనున్నట్లు వికాస తరంగణి కేంద్ర సమన్వయకర్త టీటీవి రమణమూర్తి తెలియజేశారు. వికాస తరంగిణి కార్యాలయం(బుస్కీ మాస్టర్ మేడ పైన) ప్రశాంతి నగర్, శ్రీకాకుళం రోడ్డు రాజాం నందు జరిగే ఈ తరగతులకు 6వ తరగతి నుండు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ హాజరు కావచ్చని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రజ్ఞా దైనందిని శ్లోకాలు, సప్త ఋషుల చరిత్ర, శ్రీమద్రామాయణము, మహాభారతము, భాగవతము, భగవద్గీత కావ్యాలను పరిచయం చేయడంతో పాటు యోగాసనాలు కూడా నేర్పించబడును. కాబట్టి విద్యార్థులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రజ్ఞ వికాస్ సమన్వయకర్త మురపాక గణేష్ ప్రజ్ఞ టీచర్లు గెడ్డాపు శ్రీలక్ష్మి, ప్రసాదరావు, త్రిమూర్తులు, అప్పలనాయుడు పాల్గొననున్నట్లు తెలియజేశారు.

10వ తరగతి తుది పరీక్షల్లో 100శాతం ఫస్ట్ క్లాస్ ఫలితాలు సాధించిన పోలీసు స్కూలు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో విజయనగరం పట్టణం పోలీసు లైన్స్ లో నడపబడుతున్న పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫైనల్ పరీక్షల్లో 100శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 24న తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు వేడుకగా జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి, విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ నామమాత్రపు ఫీజులతో పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో ఇతర కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం పోలీసు స్కూలు నుండి ప్రప్రథమంగా 13మంది విద్యార్థులు 10వ తరగతి తుది పరీక్షలకు హాజరుకాగా, 100శాతం ఉత్తమ ఫలితాలతో 13మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇదే రకమైన ఫలితాలను పోలీసు స్కూలు విద్యార్థులు భవిష్యత్తులో కూడా సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించుటలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మంచి శ్రద్ధ కనబర్చారని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా స్టడీ అవర్స్ నిర్వహించా రన్నారు. విద్యార్థుల విజయం ఇక్కడితో ఆగిపోకూడదని, విజయ పరంపర ఇక్కడ నుండే ప్రారంభం కావాలన్నారు. పోలీసు వెల్ఫేర్ స్కూలును ఇంకా అభివృద్ధి చేసేందుకు అవసరమైన బిల్డింగ్స్, టీచింగు, మెథడాలజీ, మెటీరియల్ వంటి ప్రణాళికలు, ప్రతిపాదనలను తీసుకొని వస్తే, వాటిని పాఠశాలలో అందుబాటులోకి తీసుకొని వచ్చి, భవిష్యత్తులో జిల్లాలోనే క్రమశిక్షణ, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు. పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య మాట్లాడుతూ - తమ స్కూలు పిల్లలు డైమండ్స్‌గా మార్చడంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించారని, వారికి సబ్జెక్ట్స్ పరంగా ఎటువంటి సందేహాలు ఉన్నా, ఎప్పటికప్పుడు వాటిని నివృత్తి చేసామన్నారు. గత కొన్ని మాసాలుగా ఉపాధ్యాయులు పడిన శ్రమ మంచి ఫలితాలు ఇచ్చిందని, తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్న జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల ఇన్చార్జ్ ఆర్ఎస్ఐ ఎన్.గోపాల నాయుడు మాట్లాడుతూ 10వ తరగతి ఫైనల్ పరీక్షలకు హాజరైన తొలి ప్రయత్నంలోనే 100శాతం ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషాన్నిస్తుందన్నారు. 13మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 11మంది 500మార్కులు పైగా సాధించడం, మిగిలిన ఇద్దరూ 490 మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. 581 మార్కులతో స్కూలు ఫస్ట్‌గా నిలిచిన ఎస్. వైష్ణవి, 575 మార్కులతో స్కూలు సెకండ్‌గా నిలిచిన సిహెచ్.హర్ష వర్ధన్, 562 మార్కులతో స్కూలు థర్డ్ నిలిచిన జి.లవీంద్రులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేసారు. స్కూలు ఉపాధ్యాయులు, హెచ్. ఎం.సంధ్య మరియు ఇతర పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా పని చేసి, ఉత్తమ ఫలితాలు రాబట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ (ఏఆర్) జి.నాగేశ్వరరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, హెచ్.ఎం.సంధ్య, స్కూలు ఇన్చార్జ్

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుర్ల : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల అధ్యక్షతన జరిగే మండల సర్వసభ్య సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొంటారని ఎంపీడీవో శేషుబాబు తెలిపారు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ డిపార్ట్మెంట్ మండల అధికారులు హాజరు కావాలని తెలిపారు.

ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవము సందర్భంగా ఈ రోజు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గౌరవ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఈ సదర్భంగా గౌరవ చైర్ పర్సన్ మాటాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కడ లేని విధముగా మన పంచాయతీ రాజ్ వ్యవస్త ఉండటం గర్వ కారణం అని అందులో ప్రజాపతినిధులుగా ఉండడము మా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలుపుతూ గ్రామాలను అభివృద్ధి చేయుటకు పూర్తి అధికారులు గ్రామ స్థాయిలో పంచాయతీలకు కల్పించారని తెలుపుతూ ఇందులో భాగస్వామ్యములు అయిన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు అని ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగిన ఉద్యోగులు అని తెలుపుతూ పంచాయతీ రాజ్ దినోత్సవము సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ ఈ సందర్భంగా కొంతమంది సర్పంచులు కు ఉద్యోగులకు సత్కారము చేసారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆర్.వెంకట్ రామన్, విజయనగరం, జియ్యమ్మవలస, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు కెల్ల శ్రీనివాసరావు, మూడడ్ల శశికళగా రేగిడి ఆముదాలవలస వైస్ ఎం. పీ.పిటీ. అచ్చిమినాయుడు జిల్లా పరిషత్ ఉద్యోగులు అందరూ పాల్గొన్నా రు.

దత్తిరాజేరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు పరిపాలనాధికారి ఏ.శివాజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన గ్రామ పంచాయతీలు క్షేత్ర స్థాయిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ, మౌళిక వసతులు కల్పిస్తూ స్థానిక ప్రభుత్వాలుగా గుర్తింప బడి ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్నాయిని అన్నారు.

అందులో అంతర్భాగం అయిన ప్రతీ పంచాయతీ రాజ్ ఉద్యోగి కూడా గర్వంగా ఈ వ్యవస్థలో పనిచేస్తున్నామని చెప్పుకునే స్థాయికి ఈరోజు పంచాయతీ రాజ్ వ్యవస్థ బలపడింది అని తెలియజేశారు. ప్రతి గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహనా కార్యక్రమములు, ర్యాలీలు చేపట్టటం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గుర్ల : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా

పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ పొట్నూరు ప్రమీల మాట్లాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కడ లేని విధంగా మన పంచాయతీ రాజ్ వ్యవస్త ఉండటం గర్వ కారణమని అందులో ప్రజాపతినిధులుగా ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నానని తెలుపుతూ గ్రామాలను అభివృద్ధి చేయుటకు పూర్తి అధికారులు గ్రామ స్థాయిలో పంచాయతీలకు కల్పించారన్నారు. ఇందులో భాగస్వామ్యములు అయిన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు అని ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగిన ఉద్యోగులు అని తెలుపుతూ పంచాయతీ రాజ్ దినోత్సవము సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, ఏవో వరప్రసాద్, ఏపిఎం భారతి, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-రాజాం : జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పెహల్గాం ఉగ్రదాడి మృతులకు జనసేన కన్నీటి నివాళి అర్పించిన రాజాం నియోజకవర్గ జనసైనికులు జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా గురువారం జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాజాం నియోజకవర్గ జనసేన నాయకులు, రాష్ట్ర ప్రచార కమిటీ సంయుక్త కార్యదర్శి పోగిరి సురేష్ బాబు ఆదేశాల మేరకు రాజాం పట్టణంలోని అంబేద్కర్ కూడలి నందు ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన 28 మందికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీతంలో ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ కళాశాలలో ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం 2025 అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా డాక్టర్ భవ్య మంజీరా (శాస్త్రవేత్త, డిప్యూటీ మేనేజర్) విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచానికి, కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, డిజైన్లు, ఉత్పత్తులు, స్టార్టప్‌లు ప్రాణం వంటివి. వీటిని రక్షించుకోకపోతే, ఇతరులు వాటిని అనుకరించి వారి వ్యాపార ప్రయోజనాలకు వాడుకునే ప్రమాదం ఉందన్నారు. బుద్ధిమత్తా సంపత్తి హక్కులు అంటే మన ఆవిష్కరణలు, డిజైన్లు, ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్స్, పేటెంట్లకు చట్టపరమైన రక్షణ కల్పించే హక్కులు అని తెలిపారు. విద్యార్థులకు ఐపీఆర్ గురించి తెలుసుకోవడం ద్వారా పరిశోధన మరియు అభివృద్ధిపై లోతైన అవగాహన కలుగుతుందన్నారు మరియు ఈ ఐపిఆర్ కోర్సులు (ఎన్ పి టి ఎల్, డబల్ యు ఐ పి ఓ ఎస్ పి టి సి ఎల్) చేయడం వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలియజేసారు. ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఏ వన్ మిషన్ లెర్నింగ్, బ్లోక్‌చెయిన్ వంటి టెక్నాలజీలలో కొత్త ఆవిష్కరణలకు కీలకం అని తెలిపారు. విద్యార్థులు ఐపిఆర్ పట్ల అవగాహన, ఆసక్తి కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామ మూర్తి మాట్లాడుతూ మార్కెట్ లో నిలబడటానికి, ఐపీ ఆర్ ఓ వ్యూహాత్మక ఆయుధంగా మార్చుకోవచ్చన్నారు. మేనేజ్మెంట్ స్టడీస్ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డీ డాక్టర్ వరూధిని మాట్లాడుతూ, ఈ పరిజ్ఞానం విద్యార్థులను టెక్నాలజీతో పాటు చట్టపరమైన విజ్ఞానంతో కూడిన పారిశ్రామిక నాయకులుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. సీతం కళాశాల కూడా విద్యార్థులకు ఐ పి ఆర్ పట్ల మరింత అవగాహన కొరకు ప్రాక్టికల్ శిక్షణలు, సెమినార్లు, వెబ్‌నార్లు ఏర్పాట్లు చేస్తుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల హత్యాకాండకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-వేపాడ : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం బైపాస్ ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మండల కేంద్రమైన వేపాడలో ఏపీ దళితకూలి రైతు సంఘం అలాగే జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో వేపాడ వల్లంపూడి జంట గ్రామాలలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని, ఈ దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఉగ్రవాదులు చేసిన ఈ హత్య కాండను ఖండిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే ఉగ్రవాదుల అంతం తప్పదని, మతోన్మాద ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగాలు వృధా కావని,ఈ ఘటనకు కారణమైన వారి పట్ల కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలని,వారికి తగిన బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీ దళిత కూలీ రైతు సంఘం,జై భీమ్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల వల్ల రైతులకు ఒరిగేదేమిటి!

వన్ బీలు ఆన్ లైన్‌లో రాక గగ్గోలు పెడుతున్న రైతులు
చర్యలు చేపట్టని రెవిన్యూ యంత్రాంగం

విశాలాంధ్ర-మెరకముడిదాం : రాష్ట్రవ్యాప్తంగా రైతులకు భూములు పై సర్వహక్కులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో జగనన్న భూ రక్షా కార్యక్రమంలో భాగంగా రీ సర్వే కార్యక్రమంను గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది.అయితే రీ సర్వే కార్యక్రమం గత వైసీపీ ప్రభుత్వం మంచి ఆశయంతో ప్రవేశ పెట్టినప్పటికీ అనుకున్న విధంగా జరగకపోవటంతో రైతులు నేటికీ పడుతున్న బాధలు వర్ణణాతీతం అని చెప్పవచ్చు.అంతేకాకుండా రీ సర్వే కార్యక్రమం అబ్బాసు పాలయ్యిందని చెప్పటంలో సందేహం లేదు. గత పది నెలలు క్రితం రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చింది కదా ఇప్పుడు అయినా న్యాయం జరుగుతుందని ఎంతో ఆశపడిన రైతులుకు నిరాసే మిగిలింది.అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల తర్వాత రెవెన్యూ గ్రామ సదస్సులు పేరుతో మూడు నెలల పాటు సదస్సులు నిర్వహించడం జరిగింది. ఆ రెవెన్యూ సదస్సుల్లో రైతులు నుండి దరఖాస్తు రూపంలో స్వీకరించి,రైతులు పెట్టిన దరఖాస్తులు ప్రాప్తికి రెవెన్యూ యంత్రాంగం రసీదులు కూడా ఇవ్వడం జరిగింది. ఇంతవరకు రైతులు ఇచ్చిన దరఖాస్తుల మీద ఎటువంటి స్పందన లేకపోవడం రైతులు లబోదిబోమని అంటున్నారు. రైతుల సమస్యలు పూర్తయిపోతే వారి దగ్గర నుండి వేలి ముద్రలు తీసుకోవాలని ప్రభుత్వం గ్రామ కార్యదర్శులుకు ఆదేశాలు జారీ చేయటం జరిగింది. విశేషం ఏమిటి

అంటే రైతులు సమస్యలు పరిష్కరించకుండానే వేలి ముద్రలు తీసుకుంటున్నారే తప్పా, వివరాలు మాత్రం రైతులుకు తెలియజేయకపోవటం విమర్శలుకు తావిస్తుంది.వేలి ముద్రలు ఎందుకు తీసుకుంటున్నారో రైతులకు చెప్పకుండా రెవెన్యూ సదస్సులో మీ పేరు వచ్చిందని చెప్పి అభం శుభం తెలియని రైతుల నుంచి గ్రామ కార్యదర్శులు, విఆర్ఓ లు వేలి ముద్రలు వేయించుకోవడం పలు అనుమాలుకు తావిస్తుంది.కానీ రెవెన్యూ యంత్రాంగంలో మాత్రం అరకొర పనులు జరగటంతో రైతులు నానా అవస్థలుకు గురవుతున్నారు.రీ సర్వే వలన వన్ బిలు ఆన్ లైన్ లో రాక రైతులు నరకయాతన అనుభవిస్తున్నా కనీసం రెవిన్యూ యంత్రాంగం స్పందించిన పాపాన పోలేదు.కాబట్టి ఇప్పటికైనా సంభంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రైతులు పడుతున్న ఇక్కట్లును దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.